క్లుప్తంగా

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

సత్తుపల్లిటౌన్: మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 18న నీలాద్రీశ్వరాలయానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. నీలాద్రీశ్వరాలయానికి ఉదయం 4గంటల నుంచి ప్రతీ ఐదు నిమిషాలకు ఒక బస్సు సత్తుపల్లి నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 చార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఏపీ నుంచి భక్తుల కోసం వీ.ఎం.బంజరు నుంచి కూడా నీలాద్రికి ప్రత్యేక బస్సులు నడిపిస్తామని డీఎం వెల్లడించారు. భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు.

ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల రిలే దీక్షలు


దీక్షలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

వైరా: నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్‌తో గురువారం వైరాలో రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించగా, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, వివిధ పార్టీల నాయకులు కె.అర్జునరావు, బీ.పీ.నాయక్, చెరుకూరి చలపతిరావు, రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు తదితరులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో జర్నలిస్టులు సూతకాని ప్రేమ్‌చంద్, గద్వాల రవి, నందిగామ మనోహర్, భూక్యా శ్రీను, సయ్యద్ అతావుల్లా, చెర్రీ, నవీన్, రఫీ, లక్ష్మణాచారి, సాయి, వినోద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయాల్లో గురువారం సాయినాధునికి అర్చకుడు ఇప్పల సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పంచామృతాలతో అభిషేకాలు చేశారు. తెల్లపాలెం, పెగళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాలకు చెందిన భక్తులు సాయినాధుడిని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. హారతులిచ్చారు. ఆలయంలో ప్రసాద్, ముక్కర లక్ష్మణ భాస్కరరెడ్డి, కోటేరు సత్యనారాయణరెడ్డిలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖంలో ఆక్రమణలు తొలగించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామంలోని పెద్ద చెరువు శిఖం భూముల ఆక్రమణను ప్రభుత్వం వెంటనే తొలగించాలని మాజీ సర్పంచ్ బహదూర్, సీపీఎం మండల కార్యదర్శి వీరయ్యలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక తహసీల్దార్ తిరుమలాచారికి వినతిపత్రం అందించారు. వినతి అందించిన వారిలో రైతులు బండారుపల్లి రాజారావు, అనుమోలు కోటేశ్వరరావు, చందర్‌రావు, సీతారామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది చదువుతున్న విద్యార్థులకు వజినేపల్లి శ్రీనివాసరావు, నాగలక్ష్మీ దంపతుల వివాహ మహోత్సవం సందర్భంగా గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, కోశాధికారి సర్వేశ్వరరావు, శ్రీనివాసరావు, మురళి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో పది చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున గురువారం దాతలు అల్పాహారానికి విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన పారుపల్లి జోగారావు 6వేలు, పూర్వ విద్యార్థి రావుల వెంకటకృష్ణ రూ.3 వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల రవీందర్, ఇన్‌చార్జీ హెచ్‌ఎం రామకృష్ణారావు, గ్రామ పెద్దలు నరసింహారావు, వెంకన్న పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులేవి?

- ఆరు నెలల నుంచి జమ కాని ఫైనం
- గ్రామాల్లో పేరుకుపోయిన పెండింగ్ పనులు
- అప్పులు చేసి పంచాయతీలు నడుపుతున్న సర్పంచ్‌లు
- వేతనాలు లేక మల్టీపర్పస్ వర్కర్ల ఇబ్బందులు


రాజులదేవరపాడు పాలకేంద్రంలో నిర్వహిస్తున్న పంచాయతీ భవనం



ఎర్రుపాలెం పంచాయతీ భవనం

ఎర్రుపాలెం: పంచాయతీలకు గత ఆరు నెలలుగా కేంద్ర ప్రభుత్వ నిధులైన 15వ ఆర్థిక సంఘం నిధులు, మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. పారిశుద్ధ్య కార్మికుల జీతభత్యాలకు, ఇతర అభివృద్ధి పనులు, నిర్వహణ ఖర్చులకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. నిధుల రాకపోవడంతో సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. జేబుల్లో నుంచి, వడ్డీలకు డబ్బులు తెచ్చి నిర్వహణ పనులు నెట్టుకొస్తుండటం వారికి భారంగా మారుతోంది. నిధుల విడుదల ఇంకా ఆలస్యమైతే వారి పరిస్థితి ఎలా ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

సర్పంచ్‌లపై ఆర్థిక భారం..

గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెలా విడుదల చేసే నిధులతో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ ఇంధనం, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు, విద్యుత్ బిల్లు చెల్లింపు, పారిశుద్ధ్యం, హరితహార కార్యక్రమాల నిర్వహణ, ప్రత్యేక కార్యక్రమాలల్లో అదనపు కార్మికుల ఏర్పాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవారు. ఈ నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచ్‌లపై ఆర్థికంగా భారంపడుతోంది. పంచాయతీలకు ఆస్తిపన్ను రూపేనా వస్తున్న కొద్దిపాటి ఆదాయం పంచాయతీ నిర్వహణకు ఏమాత్రం సరిపోవడంలేదు.

కొత్త పంచాయతీలకు భవనాలు లేక ఇక్కట్లు..

కొత్త పంచాయతీలకు భవనాలు లేక అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 31 పంచాయతీలుండగా అందులో కొత్తగా ఏర్పాటైన 8 పంచాయతీలకు భవనాలు లేవు. రామాపురం, తెల్లపాలెం, కంద్రిక, రాజుపాలెం, లక్ష్మీపురం, నర్సింహాపురం, రాజులదేవరపాడు, భీమవరం హరిజనవాడ పంచాయతీలను అద్దె గదుల్లో, పాఠశాల గదుల్లో కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ గదుల్లో అరకొర వసతులతో పాలకవర్గాలు సమావేశాల నిర్వహణకు నానా ఇబ్బంది పడాల్సిన దుస్థితి నెలకొంది.

మూడు నెలలుగా వేతనాలు లేవు..



మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. అప్పులు చేసి బతకాల్సివస్తుంది. ప్రభుత్వం స్పందించి నెలా నెలా వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. కుటుంబ పోషణ కష్టంగా మారింది. అధికారులను అడిగితే నిధులు ఇంకా రాలేదంటున్నారు. సమస్య పట్ల స్పందించి వేతనాలు ఇప్పించండి.

– చెన్నబోయిన చిన్న, మల్టీపర్పస్ వర్కర్, ఎర్రుపాలెం

ఇబ్బందులు పడుతున్నాం..



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాక ఆరు నెలలైంది. ఈ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను మరిచి మొద్దు నిద్ర పోతున్నాయి. చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయి తప్ప నిధులు మాత్రం రావడం లేదు. దీంతో పంచాయతీ నిర్వహణ కష్టంగా మారుతుంది.

– వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్, రాజులదేవరపాడు

ఎవరికీ బిల్లులు పడలేదు..



గత ఆరు నెలలుగా పంచాయతీలకు నిధులు రాని మాట వాస్తవమే. కొత్త పంచాయతీలకు సీఎఫ్‌ఎంఎస్ అకౌంట్ ఓపెన్ చేస్తున్నాం. 15వ ఆర్థిక సంఘం నుండి బిల్లు పెడుతున్నప్పుడు సీఎఫ్‌ఎంఎస్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఎవరికీ బిల్లులు పడలేదు. కావున ఇంటి పన్ను వసూళ్ల సొమ్ముతో పంచాయతీ వర్కర్లకు వేతనాలు చెల్లించాల్సి ఉంది.

– బి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎర్రుపాలెం

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యం


సత్తుపల్లి: పీఆర్టీయూ జెండా ఆవిష్కరిస్తున్న చిత్తలూరి ప్రసాద్

సత్తుపల్లి: ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సదుపాయాలను పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు సాధించిపెట్టి ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యంగా పని చేస్తుందని ఆ సంఘం అధికార మాసపత్రిక సబ్ ఎడిటర్ చిత్తలూరి ప్రసాద్ అన్నారు. గురువారం సత్తుపల్లి పీఆర్టీయూ మండల శాఖ కార్యాలయంలో ఆవిర్భవ వేడుకల సందర్భంగా ఆయన పీఆర్టీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేము రత్నాకర్, ఎస్.మధుసూదనాచారి, చెన్నకేశవరెడ్డి, వెంకటేశ్వరరావు, యేసురత్నం, రత్తయ్య, హరికిరణ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మధిర: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు తెలిపారు. టీఎస్ ఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని యూనియన్ మధిర మండల శాఖ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లంకెల మోహన్ రెడ్డి సంఘం జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడారు. 1970, ఫిబ్రవరి 9న సంఘం ఆవిర్భవించిందన్నారు. ఈ ఐదు దశాబ్దాల కాలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యారంగ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేసిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ రవికుమార్, కిరణ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్ బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు మదార్ సాహెబ్, వెంకటేశ్వరరావు, ప్రసాదరావు, సత్యనారాయణరెడ్డి, నరసింహారావు, శాంతబాబు, జమీర్ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోండి

మధిర: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కుడుముల విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని సైదల్లీపురం గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్ల అద్దాలను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైరా: పట్టణంలోని 4వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించి మాట్లారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు వైద్యాధికారి ఉదయశ్రీ మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్ కాలనీలో గురువారం కంటి వెలుగు కేంద్రాన్ని కౌన్సిలర్లు ఎస్‌కే.నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి ప్రారంభించారు. అదేవిధంగా రామగోవిందాపురం, రుద్రాక్షపల్లిలలో కంటి వెలుగు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అన్నమ్మ, నర్సింహారావు, ఏఎన్‌ఎంలు కామేశ్వరి, రమాదేవి, పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మధిర: కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

చింతకాని: మండలంలోని రాఘవాపురం గ్రామంలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ కొండపర్తి గోవిందరావు ప్రారంభించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కంటి అద్దాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కంటి వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఖరితో వ్యవసాయం నిర్వీర్యం


కొణిజర్ల: తనికెళ్లలో బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న సీపీఎం, రైతు సంఘం నాయకులు

ముదిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. సబ్సిడీలను ఎత్తివేసి బడా కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి ప్రధాని మోదీ కంకణం కట్టుకున్నారని తెలిపారు. వ్యవసాయరంగం రోజురోజుకు దిగజారి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కేంద్రం నిధులు తగ్గించడంతో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బాణాపురం, చిరుమర్రి గ్రామాల్లో గురువారం బడ్జెట్ పత్రాలను నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, రైతుసంఘం, సీపీఎం నాయకులు రమేష్, భాస్కర్‌రావు, ఉపేందర్, రంగారావు, కల్యాణ్, తిరుపతి, రామారావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన..

కొణిజర్ల: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రైతులు వ్యవసాయ కార్మికులకు మొండి చేయి చూపించిందని నిరశిస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని తనికెళ్లలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ.. కార్పొరేట్ కనుసన్నల్లో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులు కార్మికులను విస్మరించిందన్నారు. మండలంలోని చిన్నగోపతి, చిన్నమునగాల, సింగరాయపాలెం తదితర గ్రామాలలో సైతం రైతులు బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా నారాయణ, వెంకటేశ్వర్లు, మస్తాన్, రామలక్ష్మణ్‌లు, వెంకన్న, నాగులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ముదిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బాణాపురంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో గండ్లూరి కిషన్‌రావు 47వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గండ్లూరి ఆశయసాధనకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పురుషోత్తం, నాయకులు శ్రీనివాస్, ఉపేందర్, పాండురంగారావు, రామారావు, రవి, సైదులు పాల్గొన్నారు.

కాటంనేని కుటుంబానికి ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

కల్లూరు రూరల్: కల్లూరు మండలం చండ్రుపట్ల మాజీ సర్పంచ్ కాటమనేని నాగయ్య గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్‌కుమార్, ఎంపీపీ వీరవెల్లి రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామారావు, డాక్టర్ లక్కినేని రఘు, చందర్‌రావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, రామకృష్ణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. ఇదే గ్రామంలో గుండెపోటుతో చనిపోయిన పల్లె తిరుమలరావు కుటుంబాన్ని సండ్ర పరామర్శించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి: సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కారేపల్లిలోని మెస్సియా అగ్ని జ్వాల ప్రార్థనా మందిరంలో ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఫెలోషిప్ అధ్యక్షుడిగా బట్టు సైమన్ పీటర్, కార్యదర్శిగా యనగంటి షాలేము రాజు, ఉపాధ్యక్షుడిగా కె.స్టీఫెన్ పాల్, సీహెచ్ జాన్ ప్రకాశ్, సహాయ కార్యదర్శిగా విలియం కేరీ, ప్రచార కార్యదర్శిగా జయరాజు, గౌరవ అధ్యక్షుడిగా ప్రభుప్రసాద్, గౌరవ సలహాదారుడిగా స్టీఫెన్ పాల్, ప్రేమ్ సాగర్, పాల్ రాజ్, కోఆర్డినేటర్‌గా లాజర్‌లను ఎన్నుకున్నారు.

10నుంచి స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

మధిర: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 10 నుంచి 25 వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్(వీధి సమావేశాలను) నిర్వహించడం జరుగుతుందని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మధిర పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధిర నియోజకవర్గంలో అన్ని శక్తి కేంద్రాల్లో కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పూర్తి స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు రమేష్, మోహన్ రావు, ప్రకాష్, రమేష్, జానీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పదవులకు రాజీనామా చేసి మాట్లాడండి..

బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్


వైరాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వైరా/కారేపల్లి/ఏన్కూరు: బీఆర్‌ఎస్‌లో ఉంటూ గత ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన లావుడ్యా రాములునాయక్‌ను గెలిపించడానికి కృషి చేశామని చెబుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు పార్టీ ద్రోహానికి పాల్పడినట్లుగా తేలిపోయిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2014 నుంచి ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజల మనిషిగా పేరున్న రాములునాయక్‌ను విమర్శించడం మానుకోవాలని సూచించారు. పార్టీ నుంచి బహిష్కరించినా పదవులు పట్టుకుని వేలాడుతున్న వారు తొలుత పదవులకు రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ వేల్పుల పావని, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, నాయకులు కట్టా కృష్ణార్జునరావు, లాల్‌మహ్మద్, విశ్వేశ్వరరావు, మురళీకృష్ణ, మోహనరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ఇక కారేపల్లి, ఏన్కూరుల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయా మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, బానోతు సురేష్‌నాయక్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ బీఫామ్‌తో గెలిచిన వారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, దుగ్గినేని శ్రీనివాసరావు, బన్సీలాల్, శెట్టిపల్లి వెంకటేశ్వరావు, భూక్యా లాలు, మేడ ధర్మారావు, భూక్యా సక్రునాయక్, కాంతి, కృష్ణప్రియ, బానోతు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను ఎత్తివేయాలని ధర్నా


ఏఈ ఉమామహేశ్వరికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చింతకాని: విద్యుత్ కోతలను ఎత్తివేయాలని బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ మండలంలోని నాగులవంచ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట గురువారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణమే అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేసి నిరంతరంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ ఉమామహేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, ఆలస్యం వీరప్రసాద్, తోటకూరి పానకాలరావు, పంది కృష్ణయ్య, గోపి, చింతల తాతారావు, అయిలూరి శ్రీనివాసరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి..

ఎర్రుపాలెం: రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికార యంత్రాంగం స్పందించకపోతే రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, షేక్ జానీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


హాథ్ సే హాథ్ జోడో యాత్రను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

పెనుబల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. పెనుబల్లి, గంగదేవిపాడు, తాళ్లపెంట, బ్రహ్మళకుంట, కర్రాలపాడు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత హామీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెలికాని రాజబాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి మనోహర్ నాయుడు, కృష్ణయ్య, కమలాకర్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ పాదయాత్రను జయప్రదం చేయాలి


అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరారూరల్: హాథ్ సే హాథ్ అభియాన్‌లో భాగంగా కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, టీపీసీసీ సభ్యులు రామ్మూర్తి నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని పాలడుగులో గురువారం హాథ్ సే హాథ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న సర్వత్రా ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, రమేష్, వెంకటరమణ, రామారావు, సాయికిరణ్, మహ్మద్ అలీ, శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్‌రావు, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

వితరణలు వెల్లువ..

ఆరోగ్య ఉప కేంద్రానికి ఫర్నిచర్..

వేంసూరు: మండలంలోని చౌడవరం ఆరోగ్య ఉప కేంద్రానికి హైదరాబాద్ నోస్ట్యే లాబ్ ఎండీ డాక్టర్ భీమిరెడ్డి సత్యానారాయణరెడ్డి రూ.లక్ష యాభై వేలు విలువ గల ఫర్నిచర్‌ను వితరణగా అందించారు. దీనిని గడ్డం ప్రతాప్‌రెడ్డి, గడ్డం యాకుబ్ రెడ్డి బుధవారం సర్పంచ్ గాయం సద్గుణవతికి ఏఎన్ఎం రమాదేవికి అందించారు. కార్యక్రమంలో గాయం రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడీ టీవీ..

ముదిగొండ: మండలంలోని పమ్మి ప్రాథమిక పాఠశాలకు గురువారం ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు కమల, శచీదేవి, కిరణ్మయి, అనురాధ, ప్రమీల, రామశేషులు ఆండ్రాయిడ్ ఎల్ఈడీ టీవీని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సువార్త, ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గుత్తికొండ నిర్మలకు మార్పు స్వచ్ఛంద సంస్థ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిర్మల కుమారుడు గుత్తికొండ ఆదాం ఇటీవల తలసేమియా వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో గురువారం ఆ సంస్థ అధ్యక్షురాలు రజిత ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి మోహన్‌రావు, సభ్యులు షేక్ ఆఫ్రిన్, రవికిషోర్, లాలయ్య, వినోద్, రేవతి పాల్గొన్నారు.

నేడు జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన

వేంసూరు: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో నిర్మించనున్న జూనియర్ కళాశాల నిర్మాణానికి నేడు ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శంకుస్థాపన చేయనునట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి గురువారం తెలిపారు.

‘చిన్నారి’ ఆస్పత్రి ప్రారంభం


చిన్నారి చిన్నపిల్లల ఆస్పత్రిని ప్రారంభిస్తున్న కొత్తూరు ఉమామహేశ్వరరావు

సత్తుపల్లి: పట్టణంలో ఏర్పాటు చేసిన చిన్నారి చిన్నపిల్లల వైద్యశాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సీఐ టి.కరుణాకర్, వైద్యులు పి.సాంబశివరావుచౌదరి, మేనేజింగ్ డైరెక్టర్ రామాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విపక్ష నాయకుల ముందస్తు అరెస్ట్


మధిర: పోలీసుల అదుపులో ఉన్న సీపీఎం నాయకులు

మధిర/ముదిగొండ: పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి తరలివెళ్లకుండా మండలంలోని సీపీఎం, ఐద్వా, డీవైఎఫ్ఐ నాయకులను ముదిగొండ, సత్తుపల్లిటౌన్ పోలీసులు గురువారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రభుత్వ అరెస్టులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, ఐద్వా మండల కార్యదర్శి మందరపు పద్మ, డీవైఎఫ్ఐ నాయకులు బట్టు రాజు, మెట్టెల సతీష్, రవి, లక్ష్మణ్, వీరబాబు, నరేష్, బాలరాజు, హరికృష్ణ, భాస్కర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పురిమెట్ల సాయిరాంలు తదితరులు ఉన్నారు.